www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 183 | హైదరాబాద్ | ఆదివారం | 26-10-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యం

జనంతోడు, హైదరాబాద్ :



పేద, బలహీన వర్గాల నుంచి ఎదిగామని.. తమకు పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రివర్గ సమావేశంలో చర్చకు రాని మాటలు.. మాట్లాడినట్లుగా ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పటం సరికాదన్నారు. తమను అవమానపరిచేవిధంగా మాట్లాడటం సమంజసం కాదని, ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలకు మీరేం చేశారో.. 20 నెలల్లో మేము ఏం చేశామో సచివాలయం దగ్గరున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. సిద్దిపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. తాము కాంగ్రెస్ జెండాను నమ్ముకుని పనిచేస్తున్నామని, ఏదేమైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లాలన్నారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించామని, కేవలం 20 నెలల్లో భారాస నాయకులకు ఇంత ఆక్రోశం ఎందుకని ప్రశ్నించారు. వ్యక్తిగత దూషణలు కాకుండా అభివృద్ధిపై మాట్లాడాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో త్వరలోనే తెలుస్తుందన్నారు. హరీశ్‌రావు తన అనుచరులతో తిట్టించటం బాధగా ఉందని, వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## కన్నుల పండుగలా... కార్తీక దీపోత్స

తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :

కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని... రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం 22.10.2025 నుండి 19.11.2025 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి

### ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలి

ఎండోమెంటు అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం

రాష్ట్రంలోని అన్ని ఆలయాల ఈవోలతో వీడియో కాన్ఫరెన్స్



# జనంబాట ప్రారంభం



నిజామాబాద్‌లో 'జాగృతి జనం బాట' కార్యక్రమం ప్రారంభం

- బీఆర్ఎస్‌కు దూరమయ్యాక కవిత కొత్త ప్రయాణం
- కుట్ర చేసి తనను పార్టీ నుంచి బయటకు పంపారని ఆరోపణ
- నా దారి నేను వెతుక్కుంటున్నానంటూ భావోద్వేగ వ్యాఖ్యలు
- అమరవీరుల కుటుంబాలకు ఇంకా న్యాయం జరగలేదని వ్యాఖ్య
- అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతానని స్పష్టీకరణ
- యాత్రలో సమస్యలు వింటూ ముందుకు సాగిన కవిత
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సాగనున్న యాత్ర
- యాత్రకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ క్యాడర్‌కు ఆదేశాలు
- కేసీఆర్ ఫొటో లేకుండానే పాదయత్ర చేస్తున్న కవిత

తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకమైన అడుగు పడింది. జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత 'జనం బాట' పేరుతో సుదీర్ఘ పాదయాత్రను మొదలుపెట్టారు. ఆమె రాజకీయపార్టీ పెట్టబోతున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో ఈ యాత్రకు ప్రాధాన్యం సంతరించుకున్నది. కవితకు ఈ యాత్రలో అనూహ్యమైన ఆదరణ దక్కితే ఆమె పార్టీ పెట్టేందుకు మరింత ఉత్సాహంగా ముందుకు కదిలే

# మునిసిపాలిటీలకు భారీగా నిధులు

రూ. 2,780 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- తక్షణమే పనులు ప్రారంభించాలన్న సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 138 పురపాలక సంఘాల్లో 2,432 పనులకు ఆమోదం
- వెంటనే టెండర్లు పిలవాలని



తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :

తెలంగాణలోని పురపాలక సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో



## కాల్పుల కలకలం

05

- సిటీ సెంటర్‌లో కాల్పులు
- రౌడీషీటర్‌పై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ ఫైరింగ్
- స్పాట్‌కు వెళ్లి పరిశీలించిన సీపీ సజ్జనార్

## రసవత్తరంగా రాజకీయం

- బీహార్‌లో వలస ఓట్లు ఏ కూటమికి?
- వివిధ రాష్ట్రాల నుంచి వచ్చేసిన కూలీలు
- పోలింగ్ దాకా వెళ్లనివ్వకుండా ఆపుతున్న పార్టీలు
- వారి ఓట్లు అత్యంత కీలకం
- మొత్తం 48 లక్షల వలస ఓట్లు ఉన్నట్టు అంచనా



నేషనల్ బ్యూరో, సిద్దిపేట పవర్ :

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు (నవంబర్ 6, 11) ముంచుకొస్తున్న నేపథ్యంలో వలస కూలీల ఓట్లపై రాజకీయపార్టీలు గురి పెట్టాయి. చత్ పూజ (అక్టోబర్ 2528) కోసం ఇతర రాష్ట్రాలు, విదేశాల నుండి 48 లక్షల మంది బీహార్‌కు చేరుకున్నట్టు తెలుస్తోంది. కానీ పూజ తర్వాత వెంటనే తిరిగి వెళ్లాల్సిన ఈ కూలీలు ఓటు వేయడానికి

## అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం..

- హరీశ్‌కు అడ్లూరి సవాల్
- కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అనడంపై మంత్రి అడ్లూరి ఫైర్
- హరీశ్ రావుకు బహిరంగ చర్చకు సవాల్ విసిరిన మంత్రి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న అడ్లూరి


05



## ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు

- కర్నూలు బస్సు అగ్నిప్రమాదం నేపథ్యంలో ఆర్టీఏ అప్రమత్తం
- హైదరాబాద్ వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్‌పై ముమ్మర తనిఖీలు
- బండ్లగూడలో 12 బస్సులపై కేసులు, 8 వాహనాల సీజ్

తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :

కర్నూలు జిల్లా చిన్నటేకూరు గ్రామం సమీపంలో అక్టోబర్ 24, 2025 తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంలో 20 మంది ప్రయాణికులు మరణించిన విషయం తెలిసిందే. మృతుల్లో తెలంగాణకు చెందిన 13 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 4 మంది, కర్ణాటక నుంచి 3 మంది ఉన్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్‌కు ..మిగతా 2లో

## రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం అవ్వండి...

- పెట్టుబడులతో రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోండి
- 'ఇండియన్' సీఈవోలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు
- ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రత్యేక భేటీ


02


06

## మోసాన్ని మోసంతోనే జయించాలి..

- జూబ్లీహిల్స్ నుంచి జైత్రయాత్ర
- కాంగ్రెస్ మోసాలకు ప్రజలు చెక్ పెట్టాలి
- బైపోల్ వ్యూహంపై నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం

## గల్ఫ్ బోర్డు ఏది?



- అధికారం ఇచ్చింది ఆపదలోఉన్నవారిని ఆదుకోవడానికే
- ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవాలి
- ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

02

## కన్నుల పండుగలా... కార్తీక దీపోత్సవం

**మొదటిపేజీ తరువాయి**



కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... కార్తీక మాసం హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. ఈ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6.00 గంటల నుండి జరపాల్సి ఉంటుందని... ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్టు వివరించారు. కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణి శర్మ, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గార్లచే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నివేదించారు. కాగా, ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో... అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా చూసుకోవాలన్నారు. గత అనుభవాల ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుగా ఉంటుందని మంత్రి వివరించారు. అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్‌లో నిర్వహించాలన్నారు. తక్కువ టైం ఉన్నందున... అందరూ చాలా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది హాజరు అయ్యేలా... ఎంత ఎక్కువ మంది వచ్చినా ఏర్పాటు సమగ్రంగా ఉండాలని... అందుకు తగిన ప్రచారం చేయాలని సూచన చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి నిర్వహించాలన్నారు. కార్తీక దీపం ఎప్పుడు ముట్టించాలో... కొన్ని సాంప్రదాయాలున్నాయని... వాటి ప్రకారం మందుకు వెళ్ళాలని సూచించారు. దీపాలు ముట్టించడంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి టెంపుల్‌లో లైటింగ్ పక్కాగా ఉండాలన్నారు. ప్రవచనాలు చెప్పేటప్పుడు... కూడా ఏర్పాట్లు చూడాలన్నారు. భజన మండలి, సాంప్రదాయ నాట్య మండలి సంఘాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక కోణంలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. టూరిజం డిపార్టుమెంటు సహకారంతో కల్చరల్ కార్యక్రమాలు ఘనంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. గత కంటే ఇంకా చాలా ఘనంగా చేయాలని సూచించారు. వయనాలు ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వర్తించాలని సూచించారు. శ్లోకాలను చిన్న చిన్న బుక్ లెట్ గా చేసి భక్తులకు ఇవ్వాలని సూచించారు. దేవుడి ముందు కూర్చొని చదవడం... లేదా దైవచింతన చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏర్పాట్లపై ఈవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బంది ఉంటే... తమను సంప్రదించాలని మంత్రి సురేఖ సూచించారు. ఏర్పాట్ల సంబంధించిన అంశంలో జోగులాంబ టెంపుల్ ఈవో దీప్తీ చేసిన చర్యలకు మంత్రి సురేఖ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# జనం బాట ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**



అవకాశం ఉంది. అయితే కవిత వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ వెళ్లొద్దన్న ఆదేశాలు ఇప్పటికే క్యాడర్ కు అందినట్టు సమాచారం. దీంతో కవిత వెంట కేవలం తన అనుచరులు, జాగృతి కార్యకర్తలు మాత్రమే నడిచే అవకాశం ఉంది.

సామాజిక తెలంగాణ లక్ష్యంగా 33 జిల్లాల్లోనూ ప్రజల మధ్యకు వెళ్లి, వారి సమస్యలు విని, రాజకీయ దిశా గురించి చర్చించాలనే ఉద్దేశంతో ఈ యాత్ర రూపొందించారు. నిజామాబాద్ జిల్లా మెట్టి నిల్లు నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర ఫిబ్రవరి 13, 2026 వరకు నాలుగు నెలల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, "ప్రజల కోరికలకు అనుగుణంగా కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి క్లారిటీ ఇస్తాను" అని ప్రకటించారు.

**పాదయాత్ర షెడ్యూల్**

శనివారం ఉదయం 9 గంటలకు నిజామాబాద్‌లోని గన్ పార్క్‌లో ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించి యాత్రకు శ్రీకారం చుట్టారు కవిత. హైదరాబాద్ నుంచి ఉదయం చేరుకుని, తమ సొంత జిల్లా నిజామాబాద్‌లోనే పాదయాత్రకు మొదటి అడుగు పెట్టారు. మధ్యాహ్నం 1 గంటకు ఇందల్‌వాయి టోల్ గేట్ దగ్గరకు చేరుకున్న కవిత, బర్దిపూర్ నుంచి జాగృతి కార్యాలయం వరకు బైక్ ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు. జిల్లా కేంద్రంలోని జాగృతి కార్యాలయం వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగం చేస్తూ, యాత్ర లక్ష్యాల గురించి వివరించారు. అనంతరం, నవీపేట మండలం యంచలో ముంపు బాధితులతో సమావేశమై, వారి సమస్యలు విన్నారు. సాయంత్రం నందిపేట మండలం సీహెచ్. కొండూరులోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రార్థనలు చేశారు. ఈ మొదటి రోజు కార్యక్రమాలు పూర్తయిన తర్వాత, రేపు నుంచి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర కొనసాగుతుందని జాగృతి నాయకత్వం తెలిపింది.

**సామాజిక తెలంగాణ,**
**ప్రజల మధ్య రాజకీయ చర్చ**

కవిత పాదయాత్ర ప్రధాన లక్ష్యం 'సామాజిక తెలంగాణ'ను రూపొందించడమే. రైతులు, మేథావులు, విద్యావంతులు, యువత వంటి వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించి, వారి సమస్యలు అంచనా వేస్తూ, రాజకీయంగా ముందడుగు వేయాల్సిన అంశాలపై చర్చలు జరుపనున్నారు. "ఈ యాత్ర ద్వారా ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని, తెలంగాణ సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం పనిచేస్తాము" అని కవిత స్పష్టం చేశారు. ముఖ్యంగా, ముంపు, ఆర్థిక సమస్యలు, విద్య, ఉపాధి వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ప్రముఖంగా, ఈ యాత్రలో తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటో లేకుండానే ముందుకు సాగుతున్నారు. బదులుగా ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోతో ప్రజల మధ్యకు వెళ్తూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించాలనే నిర్ణయం తీసుకున్నారు. "ప్రజలు కోరుకుంటే కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తాను. యాత్ర ముగింపున క్లారిటీ ఇస్తాను" అని ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో చర్చలు రొచ్చాయి.

**33 జిల్లాల వ్యాప్త యాత్ర**

కవిత రూట్ మ్యాప్ ప్రకారం, నిజామాబాద్‌తో పాటు అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, జగిత్యాల, భువనగిరి, సూర్యాపేట, యాదాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామరెడ్డి, మల్కాజ్ గిరి, నల్గొండ, భద్రాద్రి, ములుగు, జనగామ, వరంగల్ అర్బన్, హనుమకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, మెద్చల్, కొమరం భీం, అసిఫాబాద్‌లోనూ పర్యటించనున్నారు. ప్రతి జిల్లాలో 35 రోజులు కేటాయించి, మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు, ఆలయ సందర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ యాత్రలో జాగృతి సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొంటారు. మొత్తం 33 జిల్లాలను కవర్ చేస్తూ, ప్రతి రోజూ 2030 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ, సమస్యలను వింటారు. ఫిబ్రవరి 13న యాత్ర ముగింపుతో, సేకరించిన అంశాల ఆధారంగా రాజకీయ నిర్ణయాలు తీసుకునేందుకు కవిత సిద్ధమవుతున్నారు. ఈ పాదయాత్ర తెలంగాణ రాజకీయాల్లో కవితకు కొత్త దిశానిర్దేశం చేస్తుందని, ప్రజల మద్దతుతోనే ముందుకు సాగుతుందని ఆమె మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ యాత్ర విజయవంతం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మునిసిపాలిటీలకు భారీగా నిధులు

**మొదటిపేజీ తరువాయి**



మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు మరింత ఊపందుకోనున్నాయి.

## రసవత్తరంగా రాజకీయం

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రంలోనే ఉంటున్నారు. రాజకీయ పార్టీల నేతలు వారిని వెళ్లకుండా ఒత్తిడి చేస్తున్నారు. ఈ ఓట్లు ఎవరికి పడబోతున్నాయి? రాజకీయ నాయకులు ఎలా ప్రయత్నిస్తున్నారు? మహాఘట్ బంధన్, ఇండియా కూటమికి ఈ ఓట్లు సవాల్‌గా మారాయి.

ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే(బీజేపీ, జేడీయూ) ప్రస్తుతంలో అధికారంలో ఉంది. మహాగథ్‌బంధన్ (ఆర్జేడీ, కాంగ్రెస్) బలంగా పోటీ పడుతోంది. ఎన్నికలు రెండు దశల్లో జరగాలి, ఫలితాలు నవంబర్ 14న. ఈసారి కులాలు, యువత ఓట్లు కీలకం కావడంతో, వలస కూలీల ఓట్లు కీలంగా మారాయి. ప్రభుత్వ డేటా ప్రకారం, 45.78 లక్షల మంది బీహార్‌వాసులు ఇతర రాష్ట్రాల్లో, 2.17 లక్షల మంది విదేశాల్లో పని చేస్తున్నారు. వీరంతా రైళ్లలో, కొందరు రోడ్ల మార్గాల ద్వారా రాష్ట్రానికి చేరుకున్నారు. అయితే ఎన్నికల వరకు వీరు ఇక్కడే ఉండేలా.. వారికి అంత మొత్తంలో లబ్ధి చేకూర్చేలే రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారు. వలస కూలీలు ఎక్కువగా తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో పని చేస్తున్నారు. రబ్బర్, కాయిర్, డొమెస్టిక్ వర్క్ వంటి పరిశ్రమల్లో కూలీలుగా పని చేస్తున్నారు. ప్రస్తుతం తాము పనికి వెళ్లకపోతే తమకు ఉద్యోగాలు పోతాయాని.. పని దొరకదని కొందరు కూలీలు అంటున్నారు. ఈసారి చత్ పూజ ఎన్నికలకు ముందే జరగడం వల్ల, వోటర్ టర్నౌట్ తగ్గవచ్చని ఎలక్షన్ కమిషన్ సర్వేలో 2.12 లక్షల మైగ్రెంట్ వోటర్లు మాత్రమే రిజిస్టర్ అయ్యారని తేలింది. ఈస్ట్ చంపారణ్ (6.14 లక్షలు), పాట్నా (5.68 లక్షలు), సీవాన్ (5.48 లక్షలు) వంటి జిల్లాల్లో ఈ ఓట్లు కీలకం. రాజకీయ నాయకులు ఈ మైగ్రెంట్ల ఓట్లను తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ బూత్‌లెవల్ క్యాడర్‌ను మొబిలైజ్ చేసి, డోర్‌టుడోర్ క్యాంపెయిన్ నడుపుతోంది.

> **ఎందుకీ వలసలు**
>
> **అయితే నిజంగానే బీహార్ రాష్ట్రంలో సరైన ఉద్యోగ కల్పన ఉంటే అక్కడి ప్రజలు వలస వెళ్లాల్సిన అవసరం ఎందుకు వస్తుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. బీహార్ యూపీకి చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో దక్షిణాది రాష్ట్రాలకు వలస వస్తున్నారు. ముఖ్యంగా వీరంతా భవన నిర్మాణ కార్మికులుగానిచేస్తుంటారు. కొన్ని పరిశ్రమల్లో రోజుకూలీలుగా కూడా పనిచేస్తుంటారు. ప్రస్తుతం వీరంతా తిరిగి బీహార్ వెళ్లిపోతున్నారు.**

"వోటు చేసి తిరిగి వెళ్లండి, డెమోక్రసీకి మీ పాలుపంచుకోండి" అని ఒప్పించడం. బీజేపీ ఎమ్ఎల్ఏ నీతిన్ నవీన్ (బంకిపూర్) వ్యక్తిగతంగా మైగ్రెంట్లను కలుస్తూ, "గత 20 ఏళ్లలో రోడ్లు, విద్యుత్, ఎడ్యుకేషన్ పురోగతి చూశారు కదా? NDAకు వోటు ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంచుకోండి" అంటున్నారు. జేడీయూ నాయకులు ఇర్షాద్ హుస్సేన్ గుడ్డు (ముజఫ్ఫర్‌పూర్), జైశంకర్ కుష్వహా (సందేశ్) వంటి వారు విలేజ్ మీటింగ్స్, ప్యాంఫ్లెట్స్, వీడియో మెసేజెస్ పంపుతున్నారు. "చత్ సంవత్సరానికి ఒకసారి, ఎన్నికలు 5 ఏళ్లకు ఒకసారి - మిస్ చేయకండి" అని ఒప్పిస్తున్నారు. 50కి పైగా విలేజ్‌ల్లో క్యాంపులు వేసి, మహిళల టీమ్‌లు (ఆరా) డోర్‌టుడోర్ చేస్తున్నారు. మహాగథ్‌బంధన్ వైపు నుండి ఇలాంటి ఎఫర్ట్స్ గురించి తక్కువ సమాచారం. కానీ మైగ్రెంట్ల సెంటిమెంట్స్‌లో మార్పు కనిపిస్తోంది. రాంచీ నుండి తిరిగి వచ్చిన కూలీలు "లోకల్ ఉపాధి అవకాశాలు రావాలి, దూరాలు పడుకుని కుటుంబాలు వదిలి పని చేయకూడదు" అంటున్నారు. మద్య నిషేధం వల్ల స్మగ్లింగ్ సమస్యలు కూడా ఉన్నాయని ఫిర్యాదు. చివరికి, ఈ మైగ్రెంట్ ఓట్లు ఎన్నికల ఫలితాలను మలుపు తిప్పవచ్చు. ఎలక్షన్ కమిషన్ యంగ్ వోటర్ల అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లు నడుపుతోంది.

## ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు

**మొదటిపేజీ తరువాయి**



చెందిన రామకృష్ణ (45), లక్ష్మీ (40), వారి కుమార్తెలు సౌమ్య (12), సౌజన్య (9) - ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. ఇద్దరు బాలురు (6 ఏళ్ల బాలుడు, 8 ఏళ్ల బాలిక) కూడా మృతుల్లో ఉన్నారు. గాయపడిన 7 మంది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ తీవ్రంగా స్పందించింది. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు 24 గంటల్లోనే 200కు పైగా ఆర్‌టీఏ బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో విజయవాడ హైవే, బెంగళూరు హైవే, షాద్‌నగర్, గగన్ పహాడ్, ఎల్బీ నగర్ చింతలకుంట, జడ్చర్ల టోల్ ప్లాజా వంటి ప్రాంతాల్లో 138 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ గడువు ముగిసిన 28 బస్సులు, మెడికల్ కిట్ లేని 19 బస్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని 11 బస్సులు, పర్మిట్ లేకుండా నడుపుతున్న 7 బస్సులు, బ్రేక్‌డౌన్ లైట్లు లేని 32 బస్సులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన మూడు బస్సులను సీజ్ చేశారు, 14 బస్సులపై కేసులు నమోదు చేశారు. గగన్ పహాడ్ వద్ద అద్దెం పగిలినా నడుపుతున్న ఒక బస్సును సీజ్ చేశారు; జడ్చర్లలో ఆ బస్సు ప్రమాదానికి గురైనా రిపేర్ చేయకుండా నడిపినట్లు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు.

రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లో అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ, "ప్రయాణికుల జీవితాలతో ఆడుకోవడం ఆపండి. తనిఖీలు చేస్తే వేధింపులు అని ఆరోపిస్తున్నారు, కానీ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే బస్సు సీజ్, ఓనర్‌పై ఎఫ్‌ఐఆర్, డ్రైవర్ లైసెన్స్ రద్దు - మూడూ ఒకేసారి అమలు చేస్తాం" అని హెచ్చరించారు. త్వరలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక రవాణా మంత్రులు, ఆర్‌టీఏ కమిషనర్ల సమావేశం నిర్వహించి, అన్ని ప్రైవేటు బస్సులకు జీపీఎస్ ట్రాకింగ్ మండేటరీ చేయనున్నట్లు ప్రకటించారు. డ్రైవర్లకు ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫైర్ సేఫ్టీపై మూడు రోజుల శిక్షణ, ప్రయాణికులకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ మండేటరీ చేయనున్నారు.

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు హైలెవల్ కమిటీ ఏర్పాటు చేశారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు (కేంద్రం రూ.2 లక్షలు + రాష్ట్రం రూ.23 లక్షలు), గాయపడినవారికి ఉచిత చికిత్స, రూ.1 లక్షలు పరిహారం ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున పరిహారం, గాయపడిన తెలంగాణవాసులకు హైదరాబాద్‌లోని ఓస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స ఏర్పాటు చేసింది. హెల్ప్‌లైన్ నంబర్లు 04023370081, 04023370082 (24×7) అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రమాదం 2013లో మహబూబ్‌నగర్‌లో జరిగిన 45 మంది మరణించిన ఘటనను గుర్తు చేసింది. ప్రైవేటు రవాణా వ్యవస్థలో ఫైర్ సేఫ్టీ, డ్రైవర్ శిక్షణ, బస్సు ఫిట్‌నెస్‌పై శాశ్వత పరిష్కారాలు అమలు కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రయాణికులు బస్సు బుక్ చేసేముందు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న బస్సులను ఎంచుకోవాలని, రాత్రి ప్రయాణంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ గుర్తించాలని, లోపభూయిష్ట బస్సులపై 1800 425 1111 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

## గల్ఫ్ బోర్డు ఏది?

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**



గల్ఫ్ సంక్షేమ బోర్డు పెడతాం, ప్రత్యేక పాలసీ తెస్తాం, నిధులు పెడతామని చెప్పి రెండేళ్లు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్పందన లేదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఉపాధి నిమిత్తం జోర్డాన్ వెళ్లి వివిధ కారణాలతో చిక్కుకుపోయిన 12 మంది వలస కార్మికులు ఎట్టకేలకు హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మర్యాదపూర్వకంగా హరీశ్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జోర్డాన్‌లో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొన్న తమను ఆదుకొని, స్వదేశానికి తిరిగి వచ్చేలా చేశారని బీఆర్ఎస్‌కు, హరీశ్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, ఎంతోమంది ఉపాధి నిమిత్తం వివిధ దేశాల్లో అనేక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని, మన పిల్లలను మనం కాపాడుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర పోతే బీఆర్ఎస్ పార్టీ 12 మందిని కాపాడి స్వదేశానికి తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని, కిషన్ రెడ్డి, బండి సంజయ్ విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న తెలంగాణ బిడ్డలను తీసుకురావడానికి ప్రత్యేకమైన ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు మనకు అధికారం ఇచ్చింది ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి, కష్టాల్లో ఉన్న ప్రజలను కాపాడుకోవడానికి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గెలిచిన తరవాత అమలు చేయడం, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవడం మీ బాధ్యతగా గుర్తు చేశారు.

## రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం అవ్వండి...

- **'ఇండియన్' సీఈవోలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు**
- **ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రత్యేక భేటీ**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆస్ట్రేలియాలోని పలు కంపెనీల 'ఇండియన్' సీఈవోలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పురోగతిలో పాలుపంచుకోవాలని కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా శనివారం సిడ్నీలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా - ఇండియా రిలేషన్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ కాంక్లేవ్ లో వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో "తెలంగాణ" ముందు వరుసలో ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలో పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన పాలన, సమర్థవంతమైన నాయకత్వం కారణంగా రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన గమ్యస్థానంగా మారిందన్నారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి అనుకూలించే అంశాలు, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రగతిశీల విధానాలు, ఎకో సిస్టం, సింగిల్ విండో అనుమతుల వ్యవస్థ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా 'ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్'ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంటున్న చొరవను వివరించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, సెమీకండక్టర్లు, ఏరో స్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఈవీల తయారీ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా - ఇండియా రిలేషన్స్' ఛైర్ పర్సన్ స్వాతి దవే, 'ఆస్ట్రేలియా - ఇండియా' బిజినెస్ కౌన్సిల్ నేషనల్ అసోసియేట్ ఛైర్మన్ ఇర్ఫాన్ మాలిక్, ఈటీపీఎల్ డైరెక్టర్ సౌరవ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన KRR చారిటబుల్ ట్రస్ట్

**చేర్యాల, అక్టోబర్ 25 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పోరండ్ల తిరుపతి కొద్ది రోజుల క్రితం చనిపోయాడు..వారిది పేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న KRR చారిటబుల్ ట్రస్ట్ అధినేత కరెడ్ల రాజేశ్వర్ రెడ్డి 50 కిలోల బియ్యం, 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ సభ్యులు కరెడ్ల చింటు ద్వారా ఈరోజు కుటుంబానికి అందించాడు..ఈ ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన కరెడ్ల రాజేశ్వర్ కి, తిరుపతి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..కార్యక్రమంలో పోరండ్ల వెంకటేశ్వర్లు, పోరండ్ల మల్లయ్య, గడ్డమీది కిష్టయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆరెంజ్ డే వేడుకల్లో చిన్నారుల సందడి...

**సికింద్రాబాద్, అక్టోబర్ 25 ( సిద్దిపేట పవర్ ) :**

సికింద్రాబాద్ భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ఆరెంజ్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులు పాల్గొని ఆనందంగా ఆరెంజ్ డే ను సెలబ్రేట్ చేశారు. పిల్లలు ఆరెంజ్ రంగు దుస్తులు ధరించి, ఆరెంజ్ బెలూన్లు, పండ్లు, స్నాక్స్ తో స్కూల్‌ను అలంకరించారు. చిన్నారుల ఉత్సాహం స్కూల్ ప్రాంగణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చింది. ఈసందర్భంగా ఆరెంజ్ రంగులోని ఫ్రూట్స్ నారింజ, క్యారెట్ ,బొప్పాయి పండ్ల గొప్పతనం, వాటిలోని పోషక విలువల గురించి చిన్నారులకు టీచర్లు వివరించి, అవగాహన కల్పించారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు, హెడ్ మిస్ట్రెస్ డా.మంచాల వరలక్ష్మి, టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం..

- **టిపీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్**

**సిద్దిపేట అక్టోబర్ 25 న్యూస్..**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో, అన్ని స్థానాల నుంచి తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ తెలిపారు. రాష్ట్రంలో ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఉండగా నాలుగవ స్తంభంగా తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు జిలకర రవికుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అండగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో కూనప రెడ్డి, హరిప్రసాద్, ఐఐస్ రిటైర్డ్ ఆఫీసర్ రాష్ట్ర స్టార్ క్యాంపినర్ మెదక్ జిల్లా అధ్యక్షులు దాసరి శ్యామ్ రావు, గడ్డం బాబన్న, భోగి బాబు, గుడిసె ప్రభు , కిన్నర కనకయ్య, పి. బాబురావు, ఏం స్వామి, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి లక్ష్మణ్ చూసి దళిత జాతి సిగ్గుపడుతున్నది

- **సిద్దిపేట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.**

**సిద్దిపేట అక్టోబర్25**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , నిజాలు చెపుతాను అని వచ్చి అబద్దాలు చెప్పారని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు..సిద్దిపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్దాలు, కళ్ళు తెరిపించే విదంగా ఉన్నాయని గుమ్మడికాయ దొంగలు మీరని.. హరీష్ రావు వాస్తవాలు చెప్పారని తెలిపారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , దండుపాల్యం కాకుంటే మరేంటిది ప్రశ్నించారు. క్యాబినెట్ మీటింగ్ లో ఏం జరిగింది పర్సంటేజ్లు పంచుకోవడం పంచాయతీలు పెట్టుకోవడం ఇది నిజం కాదా అని సవాలు విసిరారు. మంత్రివర్గంలో ఆరు గ్రూపులు ఏర్పడ్డవి నిజం కాదా అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి ది ఒక ఆలోచన మిగతా వాళ్ళది ఒక ఆలోచనగా ఉందని కాంట్రాక్టుల కోసం కమిషన్ల కోసం మంత్రులు కొట్లాడుతుంది వాస్తవం కాదా ఎద్దేవాచేశారు.ఎందుకు ఉలిక్కి పడుతున్నారో చెప్పాలని.ఓ మంత్రి ఇంటికి ముఖ్యమంత్రి స్వయంగా గన్మెన్ మా ఇంటికి పంపిన చెప్పింది వాస్తవం కాదా ప్రశ్నించారు.గన్ కల్చర్ తెచ్చింది మీరు చెప్పిందే కదా ఈశ్వర్ అన్నారు మంత్రుల వత్రులను తట్టుకోలేక, ఐఏఎస్ అధికారులు లీవులు పెట్టుకొని వెళ్తున్నారని.ఇట్లా డబ్బులు సంపాదించాలే ఆలోచన.. ఇందులో అవాస్తవం ఏముందన్నారు.దేవుళ్ళ పేరు చెప్పి కవర్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. హరీష్ రావు అన్నమాట కాదు సమాజం అంటున్న మాట.. పేపర్ లో వస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డి అనవసరంగా మాట్లాడవద్దన్నారు.ఓ పేపర్ మంత్రుల విహార శైలి పై వాడి వేడి చర్చ ఎడ్డింగ్లు అని క్యాబినెట్ మీటింగ్ లో చర్చ ఎందుకు పార్టీ మీటింగ్ పెట్టుకోండని వారన్నారు ప్రజలకోసంక్యాబినెట్లోచర్చజరగాలిఅంటుంది మేము కాదు..ప్రజలు అంటున్నారని తెలిపారు.. గురుకులాల్లో వందకు పైచిలుకు విద్యార్థులు చనిపోయారు ఐనా ప్రభుత్వానికి పట్టింపు లెద్దన్నారు.తినే అన్నంలో బల్లులు , తొందలు పడుతున్నవి దీనిపైన చర్చ జరగాలని హైడ్రా పైన చర్చ జరగాలని మండి పడ్డారు. ఆర్ గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో దానిపైన చర్చ జరగాలన్నారు.వ్యక్తిగత పంచాయతీల కోసం చర్చ జరుగుతుంది.23 నెలల పాలనలో యూరియా లేక అల్ల కల్లో లం కాలేదా అని ఎద్దేవాచేశారు. చి అని తూ కొడుతున్నారు.. అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం అంటున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై దుర్భాషలాండం, అవమానపరచడం మీకు అలవాటైపోయిందని తెలిపారు. 8 నెలల నుంచి గురుకులల్లో పనిచేసే సిబ్బందికి జీతాలు లేవని ప్రశ్నించారు.దమ్ముధైర్యం ఉంటే ముఖ్యమంత్రి కావచ్చు,మీరు కావచ్చు 27న 11 గంటలకు హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్దకు మేము వస్తున్నాం..ప్రజలను ఏ విధంగా మోసం చేసినారో చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మీరు రండిఅని సవాళ్ళను విసిరారు. నిన్న చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులకు సమాధానం చెప్పి మాట్లాడండని దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లుగా ఉన్నారని వారు తెలిపారు. రేవంత్ రెడ్డి మిమ్ములను సిద్దిపేటకు పంపించారని. మళ్లీ తెలంగాణలో బి.ఆర్.ఎస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈశ్వర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజల్లో తీర్పు న్యాయం వరకు ఉంటుందని వారు అన్నారు.మంత్రుల వద్ద గొడవలు జరుగుతున్నవి. ప్రజలు





ఛీదరించుకుంటున్నారని ఆ నాడు సీఎం రేవంత్ రెడ్డి దేవుల్లను అడ్డం పెట్టుకొని ప్రజలను నట్టేట ముంచారని వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మంత్రి లక్ష్మణ్ చేసిన చాలెంజ్ ను మేము స్వీకరిస్తున్నమన్నారు.. హరీష్ రావు పై చేసి వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రశ్నించారు.. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ మైనార్టీ రెసిడెన్షియల్ ఆగమైపోయినవి. హరీష్ రావును వ్యక్తిగతంగా విమర్శించడానికి మంత్రి లక్ష్మణ్ ఇక్కడికి వచ్చారని మంత్రి లక్ష్మన్ చూసి దళిత జాతి సిగ్గుపడుతున్నదని రసమయి అన్నారు. హరీష్ రావు తెలంగాణ లో ఎన్నో సార్లు రాజీనామా చేసి గెలిచిన వ్యక్తి హరీష్ రావు అని.మీది దండుపాళ్యం గ్యాంగ్ కాదా అని రసమయి అన్నారు. జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి గారికి ఐదు సార్లు లేటర్లు రాశారు ఐఏఎస్ అధికారులు నా మాట వినడం లేదని చెప్పిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు.మీరు దుర్బుద్ధి తో వచ్చినవు అని తెలిస్తే సిద్దిపేటలో అడుగు పెట్టే వాడివి కాదన్నారు.హరీష్‌రావు మాట్లాడిన దాంట్లో ఏమైనా తప్పు ఉంటే మీ ముఖ్యమంత్రి తో మాట్లాడించుఅని రసమయి తెలిపారు. జూబ్లీహిల్స్ లో మీరు ఓడిపోతున్నామని హరీష్ రావు జపం చేస్తున్నారని వ్యాఖ్యానించారు..ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి, పాల సాయిరాం, సారయ్య,సాయి,ఇస్తారి, నాయిని చంద్రం, సద్ది నాగరాజు, గ్యాదరి రవి,కనకయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రసన్న వెంకటేశ్వర టెంపుల్ లో మహా సంప్రోక్షణ వేడుకలు

- **రెండవ రోజు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**సికింద్రాబాద్, అక్టోబర్ 25 ( సిద్దిపేట పవర్ ) :**

సీతాఫల్ మండి డివిజన్ శ్రీనివాసనగర్ లో శ్రీగిరి పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జీర్ణోద్దరణ పూర్వక మహాకుంభాభిషేకం మహా సంప్రోక్షణ కార్యక్రమ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఆలయంలోని యాగశాల ద్వారతోరణధ్వజ కుమారాధన, ప్రాతరారాధన, అర్చన, సేవాకాలం, బాలభోగ నివేదన, శాత్తమొర, తీర్థప్రసాద గోష్ఠి, అరణి మన్థనం, అగ్ని ప్రతిష్ఠా, వేదాది పారాయణములు ప్రారంభం, చతు: స్థానార్చన, మూలమన్త్రహోమములు, నివేదన,పూర్ణాహుతి, శాత్తమొర, తీర్థ ప్రసాద గోష్ఠి ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి వాస్తు శాంతి, పర్యగ్నికరణం శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థానం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర



భారతీ మహాస్వామి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రాజేశ్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్ష,ఉపాధ్యక్షులు బసవ రాజు శ్రీనివాస్,టి.వేణుగోపాల్ రావు లు మాట్లాడుతూ...ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత ఆగమ శాస్త్ర ప్రకారం మహా సంప్రోక్షణ అష్టబంధన మహా కుంభాభిషేకంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి ఈనెల 30 వరకు వివిధ అధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని, 31న కంచికామకోటి పీఠాధిపతి శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతిలు హాజరై జీర్ణోద్దరణ పూర్వక మహా సంప్రోక్షణ మహాకుంభాభిషేకం నిర్వహించి, ఆలయాన్ని ప్రారంభిస్తారన్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని, స్వామి వారి కరుణ కటాక్షానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.



## ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శి గా పోటీ చేస్తున్న గజవాడ సాయి తేజ

- **సేవచేయడమే నా లక్ష్యం**
- **గజవాడ సాయి తేజ**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**

సిద్దిపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ప్రముఖ వ్యాపారవేత్త గజవాడ మనోహర్ కుమారుడు యువ నాయకుడు గజవాడ సాయి తేజ సిద్దిపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శిగా పోటీ చేస్తున్నారు. శనివారం సిద్దిపేట పట్టణ కేంద్రంలో గజవాడ సాయి తేజ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిద్దిపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో సహాయ కార్యదర్శిగా పోటీ చేస్తున్న నాకు ఎన్నికల్లో ఆర్యవైశ్యుల అండ కావాలని కోరుకుంటూ,నవంబర్ 9 న సిద్దిపేటలో నిర్వహించే ఎన్నికల్లో ఆర్యవైశ్య ఓటర్లు పాల్గొని నాకు కేటాయించిన కొబ్బరికాయ గుర్తు సీరియల్ నెంబర్ 9 పై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తూ యువత అన్ని రంగాల్లో రాణించాలని అందుకే ఆర్యవైశ్య సమాజానికి సేవ చేయాలనే అంకితభావంతో మీ ముందుకు రావడం జరుగుతుందని ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి నా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని ఆశిస్తూ, తప్పకుండా ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల్లో పాల్గొనాలని కొబ్బరికాయ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు

## శ్రీ వీరాంజనేయ క్రాకర్స్ లక్కీ డిప్ లో టీవీ సొంతం చేసుకున్న రైతు

- **యువత వ్యాపారంలో రాణించాలి - ఎన్ సీ సంతోష్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

యువత వ్యాపారంలో రాణించాలని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ అన్నారు.సిద్దిపేట జిల్లా గౌరారంలో శ్రీ వీరాంజనేయ క్రాకర్ వరల్డ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాప్ లో దీపావళి సందర్భంగా లక్కీ డిప్ లో 42 ఇంచ్ ఎల్ ఈ డి టీవీ ని సొంతం చేసుకున్న శేరిపల్లి గ్రామానికి చెందిన రైతు ఐలయ్య రమేష్ లక్కీ డీప్ కార్యక్రమంలో పాల్గొన్న కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి. సంతోష్, యువ నాయకులు 7హిల్స్ రెస్టారెంట్ యాజమాన్యం తాళ్ల భాను ప్రసాద్ గౌడ్, హోటల్ హిల్ 7 యాజమాన్యం పల్లె లక్ష్మణ్ గౌడ్ మోహన్ రెడ్డి ఫంక్షన్ హాల్ యజమాని నాగుల పల్లి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా లక్కీ డిప్ విజేతను ఎంపిక చేసి వినియోగదారుడికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన టపాకాయ లను వినియోగదారులకు తక్కువ ధరకే అందించే విధంగా నూతనంగా గౌరారంలో శ్రీ వీరాంజనేయ క్రాకర్స్ ఏర్పాటు చేసి ఈ దీపావళి ని ప్రజలు సంతోషంగా జరుపుకునే అవకాశం కల్పించిన శ్రీ వీరాంజనేయ క్రాకర్ వరల్డ్ వారికి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# ఎమ్మెల్యే హరీష్ రావు దండుపాళ్యం గా అనడం బాధకరం

- 42 శాతం బీసి రిజర్వేషన్ కేంద్రం ప్రభుత్వం ఎందుకు అమలుచేయలేదో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలి
- మిట్టపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు రూ10 లక్షలు మంజూరు చేశారు..
- రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచాము
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**సిద్దిపేట పవర్ అక్టోబర్25**

రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ ను వ్యక్తిగతంగా జరిగిన మీటింగ్ అని, ఎమ్మెల్యే హరీష్ రావు దండుపాళ్యం గా అనడం బాధ కరం అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేట పట్టణంలో ని వేంకటేశ్వర స్వామిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ 20 నెలల కాంగ్రెస్ పాలనను చూసి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు ఇంత అక్కస్ ఎందుకు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై బిఆర్ఎస్ పదేండ్ల లో ఇచ్చిన రెండు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రామ్ వద్ద హరీష్ రావు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే తో , ఐదుసార్లు ఓడిపోయావని తనను తిట్టించడం బాధ కలిగించింది అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యే కాకున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో హరీష్ రావుకు మంత్రిగా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.మంత్రి వర్గం లో ప్రజల కు అవసరం అయ్యో మీటింగ్ తప్ప, దండుపాళ్యం లాగా దోచుకోవడం కోసం మేము మీటింగ్ పెట్టలేదన్నారు.నీ భజన మండలి తో నన్ను తిట్టాంచాడు ఎంత వరకు సమంజసం అని అన్నారు..10 సంవత్సరాల లో ఎప్పుడు ఐనా ఒక్క నియామకం పత్రం ఇచ్చారా అని ప్రశ్నించారు. మేము ఎన్నికలు ఇచ్చిన హామీలు లు నేరవేర్చక పొతే మాకు ప్రజలు బుద్ధి చెపుతారు. 42 శాతం బీసి రిజర్వేషన్ కేంద్రం ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో రాష్టం లో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్, గ్రామస్తాయి ఎన్నికలు ఉన్నాయ్ అందులో ప్రజలు ఎవరికీ బ్రమ్మ రథం పడుతారో చూద్దామని అన్నారు. అనంతరం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , జిల్లా కలెక్టర్ హైమావతి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులతో మాట్లాడారు.గురుకుల పాఠశాలలో ఏమైన సమస్యలున్న ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. సిద్దిపేట కలెక్టర్ బాగా పని చేస్తున్నారని మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడం జరిగిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలలో రూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట మిట్టపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు రూ10 లక్షలను మంత్రి మంజూరు చేశారు..ఈ కార్యక్రమంలో దరిపల్లి చంద్రం, గంప మహేందర్, పూజల గోపి, ముద్దం లక్ష్మీ, సాకి ఆనంద్, పయ్యావుల ఎల్లం, రియాజ్, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు..








## చట్టాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే నేరస్తులను కాపాడుతుంది

- బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్

చట్టాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం నేరస్తులను కాపాడే ప్రయత్నం చేస్తుందని బిజెపి సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ ఆరోపించారు. ఈనెల 22న ఘట్కేసర్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను ప్రశాంత్ పై కాల్పుల జరిపిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు.సోను ప్రశాంత్ పై జరిగిన దాడిని ఖండించారు.గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న కార్యకర్తపై కాల్పులు జరగడం,హిందూ ధర్మంపై హిందువుల మనోభాలపై దాడిగా పరిగణిస్తున్నామని అన్నారు.కాల్పులు జరిగిన వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం కావడంతో ప్రభుత్వం మౌనం పాటిస్తుందని మండిపడ్డారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఇప్పటికైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకట్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కాసన గొట్టు సంతోష్,గుండ్ల జనార్ధన్,దాబా నరేష్,బొడ్డు సునీల్,కొంగర పవన్,చెంది సత్యనారాయణ,గందె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యానరంగంలో నూతన ఆవిష్కరణలపై దృష్టి

- ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్స్లర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

ఉద్యాన పంటలు, ఉత్పత్తులు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అందేలా "ఇంటింటికి ఉద్యానం" అనే కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విద్యాలయం వైస్ ఛాన్స్లర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సంవత్సర పరిపాలన కాలం సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్లర్ మాట్లాడుతూ ఉద్యాన రంగంలో మేలైన అభివృద్ధికి కృత్రిమ మేధను అన్వయించేందుకు కావలసిన ప్రత్యేక కార్యకరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఆధునిక హంగులతో పరిశోధన ఇంకుబేషన్ కేంద్రాలు, విద్యార్థుల కోసం అంకుర పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పోటీ పరీక్షలలో నైపుణ్యం పెంచేందుకు "జే ఆర్ ఎఫ్ కం కాంపిటీటివ్ సెల్" ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అనేక లాభాలు ఉన్న 'జీనోమ్ ఎడిటింగ్, టిష్యూ కల్చర్ పై పరిశోధనలకు ప్రత్యేకంగా సెంటర్ అఫ్ ఎక్స్లెల్లెన్సు కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశోధనలో ఆవిష్కరణలకు ఆసక్తి చూపాలి. ఫలితాలు ఎప్పటికప్పుడు రైతులకు అందేలా పేరెన్నిక కలిగిన జనరల్లలో పరిశోధన పత్రాలు ప్రచురించాలి. అలాగే విద్యార్థులే వర్సిటీ భవిష్యత్తుకు మూల స్తంభాలుగా ఎదగాలని" వైస్ ఛాన్స్లర్ పిలుపునిచ్చారు. విద్యార్థి స్థాయిలోనే మరింత లోతైన పరిశోధనలు చేపట్టేందుకు గాను దేశంలో పేరుపొందిన పరిశోధక సంస్థలతో కలిసి పని చేసేందుకు విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. గత సంవత్సరంలో వైస్ ఛాన్స్లర్ నేతృత్వంలో జరిగిన పరిశోధన, బోధన, విస్తరణ రంగంలో సాధించిన విజయాలను వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా నివేదించారు. ఈ సంవత్సరంలో వర్సిటీ సాధించిన విజయాలపై రూపొందించిన "క్రానికల్ ఆఫ్ ప్రోగ్రెస్", ఆల్బమ్ లను వైస్ ఛాన్స్లర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా, రిజిస్టర్ డాక్టర్ ఏ. భగవాన్, డాక్టర్ ఎం రాజశేఖర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, కన్సల్టెంట్ డాక్టర్ కే. వీరాంజనేయులు, డాక్టర్ వినోదిని, అసోసియేట్ డీన్లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సైదయ్య, డాక్టర్ అనిత కుమారి, పోతురాజు యాదయ్య, చెంచు రామయ్య, వీరన్న, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చలికాలం లో ఆరోగ్యం కాపాడుకోవడం ఎలా...

- గాంధీ ఆసుపత్రి జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ ప్రొ.ఎల్. సునీల్ కుమార్ సూచనలు..

**సికింద్రాబాద్, అక్టోబర్ 25 ( సిద్దిపేట పవర్ ) :**

వణికించే చలికాలం మొదలైంది. వింటర్ లో సాధారణంగా వచ్చే జబ్బులు, ముందస్తు జాగ్రత్తలు,వ్యాధి చికిత్స,తదితర అంశాలపై గాంధీ ఆసుపత్రి జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎల్.సునీల్ కుమార్ శనివారం సిద్దిపేట పవర్ ప్రతినిధితో మాట్లాడారు.

**సాధారణంగా వచ్చే వ్యాధులు ఇవీ:**

ఈ చలి కాలంలో సాధారణంగా ఇన్ ఫ్లూంజా, సైనసైటిస్ గొంతు నొప్పి, జ్వరం, నిమోనియా, బ్రాంకైటిస్ జబ్బులు వచ్చే అవకాశం ఉందని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. దీర్ఘకాలిక లంగ్స్ వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వీరికి ఉన్న వ్యాధి తీవ్రత ఈ చలికాలం లో ఇంకా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. చర్మ వ్యాధులు ఉన్న వారికి డ్రై స్కిన్, ఎగ్జిమా లాంటివి పెరిగే ఛాన్స్ ఉంటుందన్నారు. ఆర్థరైటిస్ ఉన్నవారిలో కీళ్ళ నొప్పులు పెరుగుతాయని, మైగ్రేన్ ఉన్న వాళ్ళు జాగ్రత్తగా ఉండాలన్నారు.

**ముందస్తు జాగ్రత్తలు:**

చలిలో ఎక్కువగా తిరగకుండా చలి నుంచి మన శరీరాన్ని కాపాడుకోవాలని, స్వెట్టర్లు, లాంటి దుస్తులు ధరించాలన్నారు.దుమ్ము కణాలు, వివిద రకాల వైరస్ ల నుంచి రక్షణకు మాస్కులు వాడాలన్నారు. ఏదేని అస్వస్థతకు గురైతే సొంత వైద్యం కాకుండా, నిపుణులైన వైద్యులను కలసి, తగిన వైద్యం పొందాలన్నారు. వేసవిలో లాగా దప్పిక వేయకున్నప్పటికీ డీహైడ్రేషన్ రాకుండా మంచినీరు ఎప్పటిలాగే తాగాలన్నారు. తినే ఆహార పదార్థాలు అన్నీ వేడి, వేడిగా భుజించడం మంచిదని చెప్పారు. హెల్తీ లైఫ్ స్టైల్ పాటిస్తే చలికాలంలో రోగాల బారిన పడకుండా సురక్షితంగా ఉంటామని డా.సునీల్ వివరించారు.

**వ్యాధుల నివారణకు చికిత్స:**

అజిత్రోమైసిన్ లాంటి యాంటీ బయాటిక్స్ ఈకాలంలో విచ్చలవిడిగా వాడుతున్నారని,



కాని అధికంగా వీటి వాడకం వలన ఇతర సమస్యలు వస్తాయని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఏదేని అనారోగ్యం కలిగినప్పుడు సొంత వైద్యం చేసుకోకుండా, నిపుణులైన సంబంధిత వైద్యులను కలసి ట్రీట్మెంట్ పొందాలన్నారు. వృద్దులకు శ్వాస సంబంధిత సమస్యలకు వ్యాక్సిన్లను తీసుకోవాలన్నారు. వీరు నిమోకోకల్ వ్యాక్సిన్ జీవితంలో ఒకసారి తీసుకోవాలని అన్నారు. అలాగే ఇన్ఫ్లూయింజా వ్యాక్సిన్ ఏడాది ఒకటి తీసుకుంటే శ్వాస సంబంధిత వ్యాధులనుంచి రక్షణ పొందవచ్చన్నారు.



## దాచారం లో పుట్టి హార్వర్డ్ లో మెరిసి

**చేర్యాల, అక్టోబర్ 25 (సిద్దిపేట పవర్)**

చేర్యాల ప్రాంతంలో సుపరిచితులు అయిన చేతి రెడ్డి సందీప్ రెడ్డి సోదరి అయిన డాక్టర్ చేతి రెడ్డి భవ్య రెడ్డి అమెరికాలోని బోస్టన్‌లో ఉన్న హార్వర్డ్ మెడికల్ స్కూల్ "గ్లోబల్ క్లినికల్ స్కాలర్స్ రీసెర్చ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్"లో అత్యధిక మార్కులు సాధించింది. దాని కోసం ఆమె ఉన్నత స్థాయి ప్రముఖులు మరియు ప్రొఫెసర్ల నుండి గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ అందుకుంది. ఈ సందర్భంగా భవ్య మాట్లాడుతూ 10000 మందిలో ఒకరు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సీటు పొందుతారు మరియు నేను కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉంది. డాక్టర్ భవ్య రెడ్డి విజయవాడలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో బిడిఎస్ చదువులకు బంగారు & వెండి పతక విజేత మరియు ఆస్ట్రేలియాలోని డీకిన్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆమె అనేక అంతర్జాతీయ జర్నల్స్‌కు రచయిత కూడా.

## నేత్రదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**సిద్దిపేట పవర్ నంగునూరు, అక్టోబర్ 25 :**




నేత్ర దానం కొరకై ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావడం ద్వారా అంధత్వాన్ని నివారించ వచ్చునని అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అంక్షాపూర్ గ్రామస్తులకు శనివారం ఆధ్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకూ పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణులు బాలకిషన్, మాధవి కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలతో పాటు మందులు అందించారు. కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని సిద్దిపేటలోని ఆధ్య ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ నేత్ర దానంపై అపోహల వల్ల నేత్ర దానం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పారు. పుట్టిన ప్రతి వ్యక్తి మరణించక తప్పదని, మరణించిన అయిదు గంటల లోపు మరణించిన వారి నేత్రాలను సేకరించి భద్రపరిస్తే మరో ఇద్దరు అంధులకు చూపు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆధ్య కంటి ఆసుపత్రి వారు పేద ప్రజలకు తమ వైద్య సహాయాన్ని అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కంటి వైద్య నిపుణులు బాలకిషన్ మాట్లాడుతూ మానవ శరీరంలో అన్ని అవయవాల కన్నా కళ్ళు చాలా ముఖ్యమైనవని చెప్పారు. కళ్ళను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఎదురైనప్పుడు వైద్యున్ని సంప్రదించాలని తెలిపారు. కళ్ళను చల్లని నీటితో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. మెత్తటి పొడి వస్త్రంతో నెమ్మదిగా తుడుచుకోవాలని చెప్పారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు కంటి అద్దాలను గాని, హెల్మెట్ గాని తప్పకుండా ధరించి దుమ్ము, ధూళి నుండి కళ్లను కాపాడుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా కంటి వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఒగులం రాజిరెడ్డి, నారాయణరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తూ పట్టుబడిన వ్యక్తులు

**నంగునూరు, అక్టోబర్ 25(సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలంలో శనివారం రోజు ఉదయం బద్దిపడగ గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ ఆర్ రంగారెడ్డి మరియు పోలీసు సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా బస్వాపూర్ పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుకను జాన్డీర్ ట్రాక్టర్ లో సిద్దిపేట వైపు తరలిస్తున్న తాడం మనోహర్ దాని ఓనర్ మధు ను పోలీసులు పట్టుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అనంతరం వారి పైన సుమోటో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాము అని రాజగోపాలపేట ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగాఎస్సై వివేక్ మాట్లాడుతూ మండలంలో ఏలాంటి అనుమతులు గాని పర్మిషన్లు గానీ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపాడు.



## కమలానగర్, భవానినగర్, జై జవాన్ కాలనీ లలో పరిశుభ్రత కార్యక్రమం విజయవంతం

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు శనివారం క్లీన్ కాప్రా కార్యక్రమంలో భాగంగా కమలానగర్, భవానినగర్,జై జవాన్ కాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లలో,అపార్ట్మెంట్లలో,వ్యాపార స్థలాల్లో ఉపయోగం లేని వస్తువులు వంటి సోఫాలు, కుర్చీలు, పరుపులు, ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య, పరిశుభ్రత విభాగం అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో కమలానగర్ సంక్షేమ సంఘం సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశుభ్రత పర్యవేక్షకుడు సుదర్శన్,సిబ్బంది సుధీర్,రాజన్, రామకృష్ణ, ధర్మేందర్,శ్రీనివాస్,కృష్ణ, లక్ష్మి, అరవింద్,అంజలి పాల్గొన్నారు. కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, పెంటయ్య గౌడ్,కార్యదర్శి పి.ఎన్.రావు,ఖజాంచీ మదన్, భవానినగర్ సంక్షేమ సంఘం కార్యదర్శి చిరంజీవి,ఉపాధ్యక్షుడు హనుమయ్య, సంయుక్త కార్యదర్శి సదాలక్ష్మి, ఖజాంచీ శేషు రామరాజు పాల్గొన్నారు. సేకరించిన వస్తువులను మున్సిపల్ వాహనాల ద్వారా తరలించారు. అలాగే ఈ కార్యక్రమం నేడు ఉదయం ఏడుగంటలకు కుషాయిగూడ ప్రాంతంలో ప్రారంభమవుతుంది. ఆ ప్రాంత నివాసులు కూడా తమ నిరుపయోగ వస్తువులను మున్సిపల్ సిబ్బందికి అందించవలసిందిగా మధుసూదన్ రావు సూచించారు. కాప్రా సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీల్లో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ జగన్ తెలిపారు.



## మోసాన్ని మోసంతోనే జయించాలి

- **జూబ్లీహిల్స్ నుంచి జైత్రయాత్ర**
- **కాంగ్రెస్ మోసాలకు ప్రజలు చెక్ పెట్టాలి**
- **బైపోల్ వ్యూహంపై నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో గ్రేటర్ పరిధిలోని నేతలతో శనివారం ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బైపోల్ ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి, కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నగర నాయకులు, కార్పొరేటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రహదారుల నిర్వహణ, ఎస్సార్‌డీపీ ఫ్లైఓవర్లు, 20వేల లీటర్ల ఉచిత నీటి పథకం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను, హైడ్రా విధ్వంసాన్ని ఎక్కడికక్కడ ఎండగట్టాలని సూచించారు. ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.



# అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం..

- **హరీశ్‌కు అడ్లూరి సవాల్**
- **కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అనడంపై మంత్రి అడ్లూరి ఫైర్**
- **హరీశ్ రావుకు బహిరంగ చర్చకు సవాల్ విసిరిన మంత్రి**
- **పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న అడ్లూరి**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేటలో ఈరోజు మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్.. హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. "ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్‌ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన మరవొద్దు. మా కేబినెట్ మీటింగ్ ప్రజల అవసరాల కోసమే... అంతే తప్ప, దండుపాళ్యంలా దోచుకోవడానికి కాదు" అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడటం దారుణమన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేతో, తన భజన మండలితో తనను తిట్టించడం ఎంతవరకు సమంజసమని హరీశ్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు కూడా కాకముందే ఇంతగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలను బీఆర్ఎస్ నెరవేర్చిందా? అని నిలదీశారు. పదేళ్లలో ఒక్కరికైనా నియామక పత్రం ఇచ్చారా? అని అడిగారు. "ముఖ్యమంత్రిని, మంత్రులను ఏకవచనంతో మాట్లాడటం సరికాదు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూనే మేము సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారు" అని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను కేంద్రం ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనకు ఆస్తులు, ఫామ్ హౌస్‌ల కన్నా దళితుల ఆత్మగౌరవమే ముఖ్యమని, త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్, గ్రామస్థాయి ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మద్దతిస్తారో చూద్దామని అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.



# కాల్పుల కలకలం

- **సిటీ సెంటర్‌లో కాల్పులు**
- **రౌడీషీటర్‌పై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ ఫైరింగ్**
- **స్పాట్‌కు వెళ్లి పరిశీలించిన సీపీ సజ్జనార్**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

హైదరాబాద్ సిటీ సెంటర్ లో శనివారం సాయంత్రం కాల్పులు కలకలం సృష్టించాయి. ఓ వ్యక్తి నుంచి మొబైల్ ఫోన్ దోచుకుని పారిపోతున్న రౌడీషీటర్, అతడి సహచరుడిని పట్టుకోవడానికి యత్నించిన కానిస్టేబుల్‌పై కత్తితో దాడికి యత్నించగా సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాలకు గురైన రౌడీషీటర్ అక్కడే కుప్పకూలి పోయాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న రౌడీషీటర్ సహచరుడి కోసం గాలిస్తున్నారు.

**అసలేం జరిగిందంటే?**

శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య తన అధికారిక వాహనంలో చాదర్ ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్ వద్ద నుంచి వెళుతున్నారు. అదే సమయంలో ఇద్దరు దుండగులు ఓ వ్యక్తి నుంచి మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కొని పారిపోతూ కనిపించారు. వెంటనే వాహనంలో నుంచి కిందకు దూకిన డీసీపీ గన్‌మెన్ వారిని పట్టుకోవడానికి ప్రయత్నించాడు. అయితే, ఇద్దరు దుండగుల్లో ఒకడు దుస్తుల్లో నుంచి కత్తిని బయటకు తీసి గన్ మెన్‌పై దాడికి ప్రయత్నించాడు. అది చూసి డీసీపీ చైతన్య కూడా వాహనంలో నుంచి కిందకు దిగి దుండగులను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఆయన కింద పడిపోయారు. ఇదే అదనుగా ఇద్దరు దుండగులు అక్కడి నుంచి పారిపోవడం మొదలు పెట్టారు. వెంటనే డీసీపీ వారిపై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ దుండగుడి శరీరంలోకి రెండు బుల్లెట్లు దూసుకుపోయాయి. దాంతో అక్కడే కుప్పకూలి పోయిన అతడిని అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.

**కరడుగట్టిన రౌడీషీటర్**

కాల్పుల్లో గాయపడ్డ దుండగుడు కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా నమోదై ఉన్న మహ్మద్ ఉమర్ అన్సారీ అని నిర్ధారణ అయ్యింది. ఇతడిపై వేర్వేరు పోలీస్ స్టేషన్లలో 20కి పైగా కేసులు ఉన్నాయి. మారణాయుధాలతో బెదిరించడం, దాడులు చేయడం, దోపిడీకి పాల్పడడం వంటి కేసులు ఉన్నాయి. గతంలో పలుమార్లు హెచ్చరించినా తన వైఖరిని మార్చుకోకపోవడంతో పోలీసులు రెండుసార్లు పీడీ యాక్ట్‌ను ప్రయోగించారు. ఈ క్రమంలో రెండేళ్లు జైలు జీవితం గడిపాడు. అయినా, ఉమర్ అన్సారీ నేరాలు మాత్రం మానలేదు. శనివారం ప్రాపర్టీ అఫెండర్‌తో కలిసి చాదర్ ఘాట్ వద్ద మొబైల్ ఫోన్ దోచుకుని పారిపోతూ పోలీస్ కాల్పుల్లో గాయపడ్డాడు.

**ఉపేక్షించేది లేదు**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ చెప్పారు. కాల్పులు జరిగిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, కాల్పుల్లో గాయపడ్డ ఉమర్ అన్సారీ కరడుగట్టిన రౌడీషీటర్ అని చెప్పారు. మొబైల్ ఫోన్ దోచుకుని పట్టుకోవడానికి ప్రయత్నించిన గన్ మెన్‌పై కత్తితో దాడికి ప్రయత్నించినందుకే డీసీపీ చైతన్య ఆయనపై కాల్పులు జరిపినట్టు తెలిపారు. రౌడీషీటర్లు, స్నాచర్లపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు.



## జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పత్రికా సమావేశం

**ఖమ్మం,అక్టోబర్ 25 (సిద్దిపేట పవర్):**

నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి రాష్ట్ర ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ వడ్డే బోయిన నరసింహారావులు మాట్లాడుతూ... ఇటీవల కాలంలో ఖమ్మం నగరంలోని ఇందిరమ్మ ఇళ్ల విషయంపై వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడుకు కొన్ని సమస్యలను వివరించడం జరిగింది ప్రధాన సమస్య రాష్ట్ర ప్రభుత్వం 400 చ,, మీ,, ల పైన 600 చ,, మీ,, ల లోపల ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం మనందరికీ తెలిసిందే అట్టి విషయమై ఖమ్మం నగరంలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ నిబంధన అడ్డురావడంతో కొంతమంది నిరుపేదలు స్థలం సరిపోని నిరుపేదలు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవడానికి సమస్యగా మారింది అట్టి సమస్యని తుమ్మల యుగంధర్ తో చెప్పడంతో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు,గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డికు తెలియపరచి ఖమ్మం నగరంలో జి ప్లస్ వన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు.తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్ రాపర్తి శరత్,గజ్జల లక్ష్మీ వెంకన్న లు పాల్గొన్నారు.



## నూజివీడు సీడ్స్ రైతు క్షేత్ర ప్రదర్శన




**రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 25 (సిద్దిపేట పవర్):**

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని జిడ్డు ఇన్నారెడ్డి గారి పొలంలో ncs ఆద్య 1134 పత్తిరకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో Asm నర్సింలు Mo గిరిధర్ రెడ్డి మరియు డీలర్స్ యాదయ్య సత్యం గారు ప్రజలు పాల్గొన్నారు. ఆద్య అధిక దిగుబడులు వివరిస్తూ ఇల్లీగల్ పత్తి విత్తనం వల్ల జరిగే నష్టాలు మరియు రబీ రెండో పంట మొక్కజొన్న విన్నర్ గురించి వివరించారు.




## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

- **మాజీ ఎంపీపీ**

**వలిగొండ,అక్టోబర్ 25(సిద్దిపేట పవర్);**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో కళ్లెం యాదమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది, వారి కుటుంబాన్ని పరామర్శించిన వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి 5000 రూపాయలు,అరూరు,గౌడ అధ్యక్షులు కళ్లెం బాలశంకర్, 10,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహ రెడ్డి ఆరూరు,మాజీ సర్పంచి పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ బైక్ కానీ ముత్యాలు, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్,సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి,ఆరూరు,మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్,భద్ర బోయిన రాజు ఎర్రగుట్ట, కొప్పుల దాసు,పాండాల కుమార్,సతీష్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు,




## బాధిత కుటుంబానికి రూ.1.5 లక్షల ఎల్వోసి అందజేత

**సిద్దిపేట పవర్:**

బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామానికి చెందిన రాపెల్లి కమల మోకాళ్ల మార్పిడి సమస్యతో బాధపడుతూ.. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యానికి పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం పడగా విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రూ.1.5 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించి, నేడు బాధిత కుటుంబ సభ్యులకు అందించి మానవత్వం చాటుకున్నారు.





బయట దొరికే ఆహారం ఎంత తిన్నా.. ఇంట్లో తిన్న ఆహారం ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే ప్రతిరోజూ ఇడ్లీ, బోండా అంటూ బయట టిఫిన్ సెంటర్లకు పరిగెత్తకుండా ఇంట్లోనే ఈ వెజిటేబుల్ గంజిని తయారుచేసుకొని తాగండి. రోజంతా చురుగ్గా ఉండడంతో పాటు ఏ పనినైనా వెంటనే క్షణాల్లోనే చేసేస్తారు. ఇంతటి శక్తి ఉన్న ఈ వెజిటేబుల్ గంజిని ఇంట్లోనే సులభంగా చేసుకోవచ్చు. ఖర్చు కూడా చాలా తక్కువలోనే అయిపోతుంది. అయితే ఈ వెజిటేబుల్ గంజ తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఏ విధంగా ఈ గంజిని తయారుచేసుకోవాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

# పొద్దున్నే ఈ గంజి తాగండి..! రోజంతా యాక్టివ్ గా ఉంటారు

**ఈ గంజి తయారీకి కావాల్సిన పదార్థాలు తెలుసుకుందాం**

ఒక కప్పు బియ్యం
మూడు కప్పుల నీరు
రుచికి సరిపడా ఉప్పు
ఒక టేబుల్ స్పూన్ నూనె
అర టేబుల్ స్పూన్ ఆవాలు
సన్నగా తరిగిన ఒక క్యారెట్
పది బీన్స్
ససన్నగా తరిగిన ఒక మొక్కజొన్న కంకి
మూడు తరిగిన పచ్చిమిర్చి
అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక టేబుల్ స్పూన్
ఒకటిన్నర కప్పుల నీళ్లు
కొద్దిగా కొత్తిమీర

### తయారీ విధానం

ముందుగా మనం తీసుకున్న బియ్యాన్ని రెండుసార్లు నీటితో కడుక్కోవాలి. ఇప్పుడు ఆ బియ్యాన్ని తీసుకొని మిక్సీలో వేసి కాస్త మెత్తగా రుబ్బుకోవాలి. తరువాత కుక్కర్‌లో మెత్తగా రుబ్బుకున్న బియ్యం వేసుకోవాలి. అలాగే అందులో రుచికి ఉప్పు వేసుకోవాలి. దీనితో పాటు మూడు కప్పుల నీళ్లు కూడా కుక్కర్ మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేవరకు ఉడకనివ్వాలి. తర్వాత ఒక కడాయి తీసుకొని అందులో నూనె పోసి వేడి చేసుకోవాలి. నూనె వేడయ్యాక అందులో ఆవాలు వేసుకొని కొంచెం ఫ్రై చేసుకోవాలి. తరువాత అందులో సన్నగా తరిగిన క్యారెట్, బీన్స్, మొక్కజొన్న ముక్కలు వేసుకొని రెండు నిమిషాల పాటు వేయించుకోవాలి. ఆ తరువాత పచ్చిమిర్చి వేసుకోవాలి, అలాగే అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయేవరకు వేయించుకోవాలి. తరువాత అందులో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసుకోవాలి. దీంతోపాటు రుచికి సరిపడా ఉప్పు వేసి అయిదు నిమిషాల పాటు బాగా మరిగించుకోవాలి. నీళ్లు అయిదు నిమిషాల పాటు బాగా మరిగిన తరువాత ముందుగా మనం సిద్ధం చేసి పెట్టుకున్న గంజిలో ఈ వెజిటేబుల్ సూప్ వేసుకోవాలి. తరువాత ఒక్కసారిగా బాగా కలిపి కుక్కర్ మూత వేసి మరలా ఒక అయిదు నిమిషాల పాటు మరిగించుకోవాలి. తరువాత కుక్కర్ మూత తీసేసి కొత్తిమీర చల్లుకుంటే.. ఆరోగ్యానికి ఎంతో మంచిదైనా వెజిటేబుల్ గంజి సిద్ధమైపోతుంది. దీనిని తాగితే రోజంతా చురుగ్గా ఉంటారు.







# జీరో ఆయిల్ పూరీ ఇలా చేసుకోండి

పూరీలు చాలా మందికి ఫేవరెట్ బ్రేక్ ఫాస్ట్. తినాలని ఎంతో ఇష్టం ఉంటుంది. కానీ తింటే మాత్రం ఎంతో కష్టం. త్వరగా జీర్ణం కావు.. అసిడిటీ లాంటి సమస్యలు వస్తాయి. ఎందుకంటే పూరీలను నూనెలో వేయించడమే ఇందుకు కారణం. నూనె వల్ల పూరీల్లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. అయితే, నూనె ఎక్కువగా ఉందని పూరీలు తినని వారి కోసం కొత్తగా ఓ ట్రెండ్ పాపులర్ అవుతోంది. అదే జీరో ఆయిల్ పూరీ. నో ఆయిల్ పూరీ అని కూడా దీన్ని అంటున్నారు. అంటే చుక్క నూనె లేకుండా పూరీలు చేసుకోవచ్చు. నూనెల లేకుండా పూరీలు చేసుకోవడం సులభమే. నూనె వాడకపోవడంతో కడుపుకు ఇవి లైట్‌గానూ ఉంటాయి. వీటిని తయారు చేసుకునేందుకు ఎయిర్‌ఫ్రయర్ ఉండాలి. మరి ఈ జీరో ఆయిల్ పూరీలను ఎలా తయారు చేసుకోవచ్చో ఇక్కడ చూడండి.

### జీరో ఆయిల్ పూరీకి కావాల్సిన పదార్థాలు

ఓ కప్పు గోధుమ పిండి
రెండు టేబుల్ స్పూన్‌ల పెరుగు
తగినంత ఉప్పు
పిండి కలుపుకునేందుకు నీరు



### జీరో ఆయిల్ పూరీల తయారీ విధానం

ముందుగా ఓ గిన్నెలో గోధుమ పిండి, ఉప్పు వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఆ తర్వాత దాంట్లో పెరుగు వేసి కలుపుకోవాలి. అనంతరం దాంట్లో కాస్తకాస్త నీరు పోసుకుంటూ పిండిని బాకా కలుపుకోవాలి. పిండిని కాస్త సాగే వరకు ఒత్తుతూ మిక్స్ చేసుకోవాలి. పిండిని బాగా కలుపుకున్నాక.. దానిపై గిన్నె మూసి 15 నుంచి 20 నిమిషాల పాటు పక్కనపెట్టాలి. ఆ తర్వాత పిండిని చిన్న ఉండలుగా చేసుకోవాలి. వాటిని కాస్త మందంగానే పూరీల్లా చపాతీ కర్రతో ఒత్తుకోవాలి. ఆ తర్వాత స్టవ్‌పై ఓ గిన్నెలో నీటిని బాగా వేడిచేసుకోవాలి. మరుగుతున్న నీటిలో పూరీలను ఒక్కొక్కటిగా వేయాలి. నీటిలో సుమారు రెండు నిమిషాలు పూరీని ఉడకనివ్వాలి. నీటిపై తేలగానే బయటికి తీసేయాలి. అలా చేసుకున్న అన్ని పూరీలను ఒకదాని తర్వాత ఒకటి నీటిలో ఉడకబెట్టాలి. నీటిలో ఉడికించిన పూరీలపై తేమను తుడిచేసి పొడిగా చేయాలి. ఆ పూరీలను ఎయిర్ ఫ్రయర్‌లో పెట్టాలి. సుమారు 180 డిగ్రీల హీట్ సెట్ చేసి ఐదు నిమిషాల పాటు పెట్టుకోవాలి. ఎయిర్ ఫ్రయర్‌లో ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ పూరీలు పెట్టవచ్చు. అయితే, ఒకదానిపై ఒకటి ఉండకుండా జాగ్రత్త పడాలి. 180 డిగ్రీల వద్ద 4 నిమిషాల పాటు ఎయిర్ ఫ్రయర్‌లో పూరీని కాల్చుకోవాలి. ఎట్టిపరిస్థితుల్లో ఎక్కువగా కుక్ కాకుండా చూసుకోవాలి. ఎయిర్ ఫ్రయర్‌లో సుమారు 4 5 నిమిషాలు ఉంచాక పూరీలు పొంగి రెడీ అవుతాయి. బయటికి తీసి కర్రీతో తినేయొచ్చు.

# భోజనం గబగబా చేయొద్దు..!

ప్రస్తుత ఉరుకులు, పరుగుల జీవితంలో క్షణం తీరిక ఉండటం లేదు. తినడానికి, పడుకోవడానికి, ఇంట్లో గడపడానికి కూడా నో టైమ్. దీనికి తోడు ఆఫీసు ఒత్తిళ్లు, టెన్షన్లు, వెరసి జీవితం నాశనం అవుతోంది. అయితే ఇటువంటి పరిస్థితుల్లో భోజనం చేయడానికి కూడా టైమ్ ఉండటం లేదు. దీంతో గబాగబా భోంచేస్తున్నారు. ఇలా హడావిడిగా భోజనం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎన్నో అనారోగ్య సమస్యలకు ఇది కారణమవుతుందని పేర్కొంటున్నారు. అయితే ఈ స్టోరీలో హడావిడిగా భోజనం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి? అనేది తెలుసుకుందాం.



### టైప్ 2 డయాబెటిస్

రుచికరమైన గోధుమ పిండి అప్పం..ఈజీగా ఇలా చేసుకోండి" రుచికరమైన గోధుమ పిండి అప్పం..ఈజీగా ఇలా చేసుకోండి" వేగంగా భోజనం చేయడం వల్ల శరీరంలోని రక్తంలో కూడా అదే స్థాయిలో షుగర్ శాతం పెరుగుతుంది. అలాగే టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. అందుకే వేగంగా భోజనం చేయాలనుకునే వారు తప్పనిసరిగా తమ అలవాటును మార్చుకోవాలి. దీని వల్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు.

### వేగంగా బరువు పెరగడం..

రుచికరమైన ఎగ్ 65..ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి"రుచికరమైన ఎగ్ 65..ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి" ఈ మధ్య కాలంలో యువతను అధికంగా ఇబ్బంది పెడుతున్న సమస్య అధికంగా బరువు పెరగడం. మనం అవలంబిస్తున్న జీవన విధానం, తింటున్న ఆహారం కారణంగా సులభంగా ప్రతి ఒక్కరూ ఉండాల్సిన బరువు కంటే ఎక్కువగా బరువు పెరుగుతున్నారు. ఇది భవిష్యత్తులో తీవ్రమైన సమస్యగా మారి గుండెపోటు వంటి సమస్యలకు కూడా దారి తీస్తుంది. అయితే హడావిడిగా వేగంగా భోజనం చేయడం వల్ల కూడా అధికంగా బరువు పెరిగే అవకాశం ఉంది. సైన్స్ ప్రకారం మనం ఆహారం తిన్నప్పుడు.. తిన్న 20 నిమిషాల్లో మన కడుపు నిండినట్లు మనకు మెదడు సంకేతం ఇస్తుంది. అయితే వేగంగా తింటే 20 నిమిషాల ముందే కడుపు నిండిందని సంకేతం వస్తుంది. దీని కారణంగా అధికంగా బరువు పెరుగుతారు. ఉభయకాయం వంటి సమస్యల బారిన పడతారు.



### జీర్ణక్రియ ఆటంకాలు..

భోజనం చేసే సమయంలో ఆహారాన్ని నమిలి తినాలి. అప్పుడే అది జీర్ణక్రియలో సరిగ్గా జీర్ణమవుతుంది. అయితే వేగంగా తినడం వల్ల మనం ఆహారాన్ని సరిగ్గా నమలలేము. దీని వల్ల ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే జీర్ణ సంబంధిత సమస్యల బారిన పడే అవకాశం ఉంటుంది. దీంతో పాటు ఉభయకాయం పెరగడం, గుండె సమస్యల బారిన పడడం వంటి ప్రమాదాలు

### గ్యాస్, ఉబ్బరం:

ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని వేధిస్తున్న సమస్య గ్యాస్, అలాగే ఉబ్బరం. మనం సమయానికి భోజనం చేయకపోయినా ఈ గ్యాస్ సమస్య వెంటాడుతుంది. అలాగే చాలా వేగంగా పెద్ద పెద్ద ముద్దలను తినడం వల్ల కూడా ఈ గ్యాస్ సమస్య ఏర్పడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇలా తినడం వల్ల కడుపులో గాలి, ఆహారం ఒకేసారి వెళ్తాయని, అవి గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారి తీస్తాయని పేర్కొంటున్నారు. కాబట్టి మీకు హడావిడిగా వేంగంగా తినే అలవాటు ఉంటే తక్షణమే దాన్ని మానుకోవాలని సూచిస్తున్నారు.

